శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రమ్

నామ పద విభాగంతో



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్,
41-1/8-13A., గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్

పూర్వపీఠిక:

01. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥

02. యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్।
విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే॥

03. వ్యాసం వసిష్ఠ నప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్॥

04. వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః॥

05. అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే।
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే॥

06. యస్య స్మరణమాత్రేణ జన్మ సంసారబంధనాత్।
విముచ్యతే నమ స్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే॥

(నమః సమస్తభూతానాం ఆదిభూతాయ భూభృతే
అనేకరూప రూపాయ విష్ణవే ప్రభవిష్ణవే॥)

॥ ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే ॥

శ్రీ వైశంపాయన ఉవాచ:

07. శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః।
యుధిష్ఠిరః శ్శాంతనవం పునరే వాభ్యభాషత॥

యుధిష్ఠిర ఉవాచ:

08. కి మేకం దైవతం లోకే కిం వాఽప్యేకం పరాయణమ్।
స్తువంతః కం కమర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్॥

09. కో ధర్మః స్సర్వధర్మాణాం భవతః పరమో మతః।
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్॥

శ్రీ భీష్మ ఉవాచ:

10. జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్।
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః॥

11. తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్।
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ॥

12. అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్।
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్॥

13. బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తివర్ధనమ్।
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్॥

14. ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽధికతమో మతః।
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నరఃస్సదా॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

15. పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః।
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్॥

16. పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళం।
దైవతం దేవతానాం చ భూతానాం యోఽవ్యయః పితా॥

17. యతః స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే।
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే॥

18. తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే।
విష్ణోర్నామ సహస్రం మే శృణు పాపభయాపహమ్॥

19. యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః।
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూతయే॥

20. ఋషి(విష్ణో)ర్నా(మ)మ్నాం సహస్రస్య వేదవ్యాసో మహామునిః (నృషిః)।
చన్దోఽనుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః॥

21. అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః।
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే!॥

22. విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వరమ్।
అనేకరూప దైత్యాంతం నమామి పురుషోత్తమమ్॥

అస్య శ్రీ విష్ణోః ర్దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య। శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః। అనుష్టుప్ ఛన్దః। శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారాయణో దేవతా। అమృతాంశూద్భవో భానురితి బీజమ్। దేవకీ నందనః స్రష్టేతి శక్తిః ఉద్భవః క్షోభణోదేవ ఇతి పరమోమంత్రః। శంఖభృన్నందకీ చక్రీతి కీలకమ్। శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రమ్। రథాంగపాణి రక్షోభ్య ఇతినేత్రమ్। త్రిసామా సామగః స్సామేతి కవచం। ఆనందం పరబ్రహ్మేతి యోనిః। ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బంధః శ్రీ విశ్వరూప ఇతి ధ్యానమ్। శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే(కైంకర్య రూపే) శ్రీ సహస్రనామ జపే వినియోగః॥

ధ్యానమ్:

01. క్షీరోదన్వత్ ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తి కానాం
మాలా క్లుప్తా సనస్థః స్ఫటిక మణినిభైః మౌక్తి కైర్మండితాంగః।
శుభ్రై రభ్రై రదభ్రై రుపరి విరచితై ర్ముక్త పీయూష వర్షైః
ఆనన్దీ నః పునీయా దరి నలిన గదా శంఖపాణి ర్ముకుందః॥

02. భూఃపాదౌయస్య నాభిర్వియ దసుర నిలశ్చంద్రసూర్యౌచనేత్రే।
కర్ణా వాశాః శిరోద్యౌర్ముఖమపి దహనో యస్యవాస్తే(సో ఽ)య మబ్ధిః
అంతస్థం యస్య విశ్వం సుర నర ఖగ గో భోగి గంధర్వదైత్యైః
చిత్రం రం రమ్యతే తం త్రిభువన వపుషం విష్ణుమీశం నమామి॥

ఓం నమో భగవతే వాసుదేవాయ

03. శాన్తాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకా(ధా)రం గగన సదృశం మేఘవర్ణం శుభాఙ్గమ్।
లక్ష్మీకాన్తం కమల నయనం యోగి హృద్ధ్యాన గమ్యం
వన్దే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్॥

04. మేఘశ్యామం పీతకౌశేయవాసం।
శ్రీవత్సాంఙ్కం కౌస్తుభోద్భాసితాఙ్గమ్।
పుణ్యోపేతం పుణ్డరీకాయ తాక్షం।
విష్ణుం వన్దే సర్వలోకైక నాథమ్॥

నమః సమస్త భూతానాం ఆదిబూతాయ భూభృతే
అనేకరూప రూపాయ విష్ణవే ప్రభవిష్ణవే

05. సశఙ్ఖ చక్రం సకిరీట కుణ్డలం।
సపీత వస్త్రం సరసీరుహేక్షణమ్।
సహార వక్షః స్థలశోభికౌస్తుభం।
నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్॥

ఓమ్ నమో భగవతే వాసుదేవాయ

06. ఛాయాయాం పారిజాతస్య హేమసింహాసనో పరి।
ఆశీ(సీ)న మంబుద శ్యామ మాయతాక్ష మలఙ్కృతమ్॥

07. చంద్రాననం చతుర్భాహుం శ్రీ వత్సాఙ్కితవక్షస్థం।
రుక్మిణీ సత్యభామాభ్యాం సహితం కృష్ణమాశ్రయే॥

\- - -

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్

01. విశ్వం - విష్ణు - ర్వషట్కారో - భూతభవ్యభవత్ప్రభుః।
భూతకృత్-భూతభృ-ద్భావో-భూతాత్మా-భూతభావనః॥ (1-9)

02. పూతాత్మా - పరమాత్మా చ - ముక్తానాంపరమాగతిః।
అవ్యయః-పురుషః-స్సాక్షీ-క్షేత్రజ్ఞో-ఽ(అ)క్షరఏవచ॥ (10-17)

03. యోగో - యోగవిదాంనేతా - ప్రధానపురుషేశ్వరః।
నారసింహవపుః-శ్రీమాన్-కేశవః-పురుషోత్తమః॥ (18-24)

04. సర్వః-శ్శర్వః-శ్శివః-స్థాణుః- భూతాది- ర్నిధిరవ్యయః।
సంభవో-భావనో-భర్తా-ప్రభవః -ప్రభు- రీశ్వరః॥ (25-36)

05. స్వయంభూ-శ్శమ్భు- రాదిత్యః-పుష్కరాక్షో-మహాస్వనః।
అనాదినిధనో- ధాతా- విధాతా - ధాతురుత్తమః॥ (37-45)

06. అప్రమేయో -హృషీకేశః -పద్మనాభో - ఽ(అ)మరప్రభుః।
విశ్వకర్మా -మను -స్త్వష్టా -స్థవిష్ఠః-స్థవిరో ధ్రువః॥ (46-54)

07. అగ్రాహ్యః- శాశ్వతః - కృష్ణో - లోహితాక్షః - ప్రతర్దనః।
ప్రభూత-స్త్రికకుద్ధామ-పవిత్రం-మఙ్గళంపరమ్॥ (55-63)

08. ఈశానః -ప్రాణదః -ప్రాణో -జ్యేష్ఠః -శ్రేష్ఠః -ప్రజాపతిః।
హిరణ్యగర్భో-భూగర్భో -మాధవో -మధుసూదనః॥(64-73)

09. ఈశ్వరో -విక్రమీ -ధన్వీ -మేధావీ - విక్రమః - క్రమః।
అనుత్తమో-దురాధర్షః -కృతజ్ఞః -కృతి-రాత్మవాన్॥(74-84)

10. సురేశ - శ్శరణం - శర్మ - విశ్వరేతాః - ప్రజాభవః।
అహ- స్సవంత్సరో-వ్యాళః-ప్రత్యయ-స్సర్వదర్శనః॥(85-94)

11. అజ - స్సర్వేశ్వరః -స్సిద్ధః -సిద్ధిః -స్సర్వాది -రచ్యుతః।
వృషాకపి -రమేయాత్మా -సర్వయోగవినిస్సృతః॥ (95-103)

12. వసు- ర్వసుమనాః- స్సత్యః-సమాత్మా-సమ్మితః-స్సమః।
అమోఘః- పుణ్డరీకాక్షో-వృషకర్మా-వృషాకృతిః॥(104-113)

13. రుద్రో- బహుశిరా- బభ్రుః- విశ్వయోని - శ్శుచిశ్రవాః।
అమృత-శ్శాశ్వతఃస్థాణుః-వరారోహో-మహాతపాః॥(114-122)

14. సర్వగ - స్సర్వవిద్భానుః - (ర్వి)విష్వక్సేనో - జనార్ధనః।
వేదో-వేదవి-దవ్యంగో-వేదాంగో-వేదవి-త్కవిః॥(123-132)

15. లోకాధ్యక్షః - స్సురాధ్యక్షో - ధర్మాధ్యక్షః - కృతాకృతః।
చతురాత్మా-చతుర్వ్యూహః-చతుర్దంష్ట్ర-శ్చతుర్భుజః॥(133-140)

16. భ్రాజిష్ణు - ర్భోజనం - భోక్తా - సహిష్ణు - ర్జగదాదిజః।
అనఘో-విజయో-జేతా-విశ్వయోనిః-పునర్వసుః॥(141-150)

17. ఉపేన్ద్రో -వామనః -ప్రాంశుః-అమోఘు-శ్శుచి-రూర్జితః।
అతీన్ద్ర-సంగ్రహ-స్సర్గో-ధృతాత్మా-నియమో-యమః॥(151-162)

18. వేద్యో -వైద్యః -స్సదాయోగీ -వీరహా -మాధవో-మధుః।
అతీన్ద్రియో-మహామాయో-మహోత్సాహో-మహాబలః॥(163-172)

19. మహాబుద్ధి - ర్మహావీర్యో - మహాశక్తి - ర్మహాద్యుతిః।
అనిర్దేశ్యవపు-శ్శ్రీమాన్-అమేయాత్మా-మహాద్రిధృత్॥(173-180)

20. మహేష్వాసో - మహీభర్తా - శ్రీనివాసః - స్సతాంగతిః।
అనిరుద్ధ-స్సురానన్దో -గోవిన్దో -గోవిదాంపతిః॥ (181-188)

21. మరీచి - ర్దమనో - హంసః - సుపర్ణో - భుజగోత్తమః।
హిరణ్యనాభః-సుతపాః-పద్మనాభః-ప్రజాపతిః॥(189-197)

22. అమృత్యు-స్సర్వదృ-క్సింహః-సన్ధాతా- సన్ధిమాన్- స్థిరః।
అజో-దుర్మర్షణ-శ్శాస్తా-విశ్రుతాత్మా-సురారిహా॥(198-208)

23. గురు - ర్గురుతమో - ధామ - సత్యః- స్సత్యపరాక్రమః।
నిమిషో-ఽ(అ)నిమిష-స్స్రగ్వీ-వాచస్పతిరుదారధీః॥(209-217)

24. అగ్రణీ-ర్గ్రామణీః-శ్శ్రీమాన్ -న్యాయో -నేతా -సమీరణః।
సహస్రమూర్ధా-విశ్వాత్మా-సహస్రాక్షః-సహస్రపాత్॥(218-227)

25. ఆవర్తనో - నివృత్తాత్మా - సంవృత - స్సంప్రమర్దనః।
అహస్సంవర్తకో- వహ్నిః- అనిలో- ధరణీధరః॥ (228-235)

26. సుప్రసాదః -ప్రసన్నాత్మా -విశ్వదృ -గ్విశ్వభు -గ్విభుః।
సత్కర్తా-సత్కృత-స్సాధుః-జహ్ను-ర్నారాయణో-నరః॥ (236-246)

27.అసంఖ్యేయో-ఽ(అ)ప్రమేయాత్మా-విశిష్టః-శ్శిష్టకృ-చ్ఛుచిః।
సిద్ధార్థః- సిద్ధసఙ్కల్పః- సిద్ధిద- స్సిద్ధిసాధనః॥ (247-255)

28. వృషాహీ - వృషభో - విష్ణుః - వృషపర్వా - వృషోదరః।
వర్ధనో - వర్ధమానశ్చ- వివిక్త- శ్శ్రుతిసాగరః॥ (256-264)

29. సుభుజో- దుర్ధరో- వాగ్మీ- మహేన్ద్రో- వసుదో- వసుః।
నైకరూపో- బృహద్రూపః- శిపివిష్టః- ప్రకాశనః॥ (265-274)

30. ఓజస్తేజోద్యుతిధరః - ప్రకాశాత్మా - ప్రతాపనః।
ఋద్ధః-స్స్పష్టాక్షరో-మన్త్రః-చన్ద్రాంశు-ర్భాస్కరద్యుతిః॥ (275-282)

31. అమృతాంశూద్భవో - భానుః - శశిబిన్దు - స్సురేశ్వరః।
ఔషధం - జగతస్సేతుః- సత్యధర్మపరాక్రమః॥ (283-289)

32. భూతభవ్యభవన్నాథః - పవనః - పావనో - ఽ(అ)నలః।
కామహా-కామకృ-త్కాన్తః-కామః-కామప్రదః-ప్రభుః॥ (290-299)

33. యుగాదికృ - ద్యుగావర్తో - నైకమాయో - మహాశనః।
అదృశ్యో- వ్యక్తరూపశ్చ- సహస్రజి- దనన్తజిత్॥ (300-307)

34. ఇష్టో-ఽ(అ)విశిష్ట -శ్శిష్టేష్టః -శిఖణ్డీ -నహుషో -వృషః।
క్రోధహా-క్రోధకృత్కర్తా-విశ్వబాహు-ర్మహీధరః॥ (308-317)

35. అచ్యుతః - ప్రథితః - ప్రాణః -ప్రాణదో -వాసవానుజః।
అపాంనిధి- రధిష్ఠాన- మప్రమత్తః- ప్రతిష్ఠితః॥ (318-326)

36. స్కందః -స్కందధరో -ధుర్యో -వరదో -వాయువాహనః।
వాసుదేవో- బృహద్భానుః- ఆదిదేవః- పురన్దరః॥(327-335)

37. అశోక - స్తారణ - స్తారః - శూర - శ్శౌరి - ర్జనేశ్వరః।
అనుకూల -శ్శతావర్తః -పద్మీ -పద్మనిభేక్షణః॥ (336-345)

38. పద్మనాభో - ఽ(అ)రవిన్దాక్షః - పద్మగర్భ - శరీరభృత్।
మహర్ధి-ర్ఋద్ధో-వృద్ధాత్మా-మహాక్షో-గరుడధ్వజః॥(346-354)

39. అతుల - శ్శరభో - భీమః - సమయజ్ఞో - హవిర్హరిః।
సర్వలక్షణలక్షణ్యో- లక్ష్మీవాన్- సమితింజయః॥ (355-362)

40. విక్షరో -రోహితో -మార్గో -హేతు -ర్దామోదర -స్సహః।
మహీధరో-మహాభాగో- వేగవా- నమితాశనః॥(363-372)

41. ఉద్భవః - క్షోభణో - దేవః - శ్రీగర్భః - పరమేశ్వరః।
కరణం-కారణం-కర్తా-వికర్తా-గహనో-గుహః॥ (373-383)

42. వ్యవసాయో -వ్యవస్థానః -సంస్థానః -స్థానదో -ధ్రువః।
పరర్థిః-పరమస్పష్టః-తుష్టః -పుష్ట -శ్శుభేక్షణః॥ (384-393)

43. రామో-విరామో-విరజో-మార్గో-నేయో-నయో-నయః।
వీర- శ్శక్తిమతాంశ్రేష్ఠః- ధర్మో- ధర్మవిదుత్తమః॥(394-404)

44. వైకుణ్ఠః -పురుషః -ప్రాణః -ప్రాణదః -ప్రణవః -పృథుః।
హిరణ్యగర్భ-శ్శత్రుఘ్నో-వ్యాప్తో-వాయు-రధోక్షజః॥ (405-415)

45. ఋతు - స్సుదర్శనః - కాలః - పరమేష్ఠీ - పరిగ్రహః।
ఉగ్ర -స్సంవత్సరో- దక్షో-విశ్రామో-విశ్వదక్షిణః॥ (416-425)

46. విస్తారః - స్థావరస్థాణుః - ప్రమాణం - బీజమవ్యయమ్।
అర్థో-ఽ(అ)నర్థో-మహాకోశో-మహాభోగో-మహాధనః॥ (426-434)

47. అనిర్విణ్ణః -స్థవిష్ఠో -భూ -ర్ధర్మయూపో -మహామఖః।
నక్షత్రనేమి-ర్నక్షత్రీ-క్షమః-క్షామ- స్సమీహనః॥ (435-444)

48. యజ్ఞ -ఇజ్యో -మహేజ్యశ్చ -క్రతు -స్సత్రం-సతాంగతిః।
సర్వదర్శీ-విముక్తాత్మా-సర్వజ్ఞో-జ్ఞానముత్తమమ్॥ (445-454)

49. సువ్రత-స్సుముఖ-స్సూక్ష్మః -సుఘోష-స్సుఖద- స్సుహృత్।
మనోహరో-జితక్రోధో- వీరబాహు- ర్విదారణః॥ (455-464)

50. స్వాపనః - స్వవశో - వ్యాపీ - నైకాత్మా - నైకకర్మకృత్।
వత్సరో- వత్సలో-వత్సీ-రత్నగర్భో-ధనేశ్వరః॥ (465-474)

51. ధర్మగు-బ్ధర్మకృ-ద్ధర్మీ-సత్-ఽ(అ)సత్-క్షరమ్-ఽ(అ)క్షరమ్।
అవిజ్ఞాతా-సహస్రాంశుః-విధాతా- కృతలక్షణః॥ (475-485)

52. గభస్తినేమి - స్సత్త్వస్థః - సింహో - భూతమహేశ్వరః।
ఆదిదేవో- మహాదేవో- దేవేశో- దేవభృద్గురుః॥ (486-493)

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

53. ఉత్తరో - గోపతి - ర్గోప్తా - జ్ఞానగమ్యః - పురాతనః।
శరీరభూతభృ- ద్భోక్తా- కపీన్ద్రో- భూరిదక్షిణః॥ (494-502)

54. సోమపో-ఽ(అ)మృతప-స్సోమః-పురుజిత్-పురుసత్తమః।
వినయో-జయ-స్సత్యసన్ధో-దాశార్హ-స్సాత్వతాంపతిః॥(503-512)

55. జీవో - వినయితాసాక్షీ - ముకున్దో- ఽ(అ)మితవిక్రమః।
అమ్భోనిధి-రనన్తాత్మా-మహోదధిశయో-ఽ(అ)న్తకః॥(513-520)

56. అజో -మహార్హః -స్వాభావ్యో -జితామిత్రః -ప్రమోదనః।
ఆనన్దో- నన్దనో- నన్దః- సత్యధర్మా- త్రివిక్రమః॥(521-530)

57. మహర్షిఃకపిలాచార్యః - కృతజ్ఞో - మేదినీపతిః।
త్రిపద- స్త్రిదశాధ్యక్ష- మహాశృఙ్గః- కృతాన్తకృత్॥(531-537)

58. మహావరాహో - గోవిన్దః - సుషేణః - కనకాఙ్గదీ।
గుహ్యో- గభీరో-గహనో-గుప్త- శ్చక్రగదాధరః॥ (538-546)

59.వేధా-స్స్వాంగో-ఽ(అ)జితః-కృష్ణో-దృఢ-స్సఙ్కర్షణో ఽచ్యుతః।
వరుణో-వారుణో-వృక్షః-పుష్కరాక్షో-మహామనాః॥(547-557)

60. భగవాన్-భగహా-ఽఽ(ఆ)నన్దీ-వనమాలీ-హలాయుధః।
ఆదిత్యో- జ్యోతిరాదిత్యః- సహిష్ణు- ర్గతిసత్తమః॥(558-566)

61. సుధన్వా - ఖణ్డపరశు - ర్దారుణో - ద్రవిణఃప్రదః।
దివస్పృ- క్సర్వదృగ్వ్యాసో- వాచస్పతిరయోనిజః॥(567-573)

62. త్రిసామా– సామగ– స్సామ– నిర్వాణం– భేషజం– భిషక్।
సన్న్యాసకృ–చ్ఛమ–శ్శాన్తో–నిష్ఠా–శాన్తిః–పరాయణమ్॥(574-585)

63. శుభాంగ –శ్శాన్తిద –స్స్రష్టా – కుముదః – కువలేశయః।
గోహితో–గోపతి–ర్గోప్తా–వృషభాక్షో–వృషప్రియః॥ (586-595)

64. అనివర్తీ – నివృత్తాత్మా – సంక్షేప్తా – క్షేమకృ – చ్ఛివః।
శ్రీవత్సవక్షాః– శ్రీవాసః– శ్రీపతిః– శ్రీమతాంవరః॥(596-604)

65. శ్రీద – శ్శ్రీశః – శ్రీనివాసః – శ్రీనిధి – శ్శ్రీవిభావనః।
శ్రీధర–శ్శ్రీకర–శ్శ్రేయః–శ్రీమాన్–లోకత్రయాశ్రయః॥(605-614)

66. స్వక్ష – స్స్వఙ్గ – శ్శతానన్దో – నన్ది – ర్జ్యోతిర్గణేశ్వరః।
విజితాత్మా–విధేయాత్మా–సత్కీర్తి–శ్ఛిన్నసంశయః॥ (615-623)

67. ఉదీర్ణ – స్సర్వతశ్చక్షు – రనీశ – శ్శాశ్వతస్థిరః।
భూశయో–భూషణో–భూతి–ర్విశోక–శ్శోకనాశనః॥(624-632)

68. అర్చిష్మా – నర్చితః – కుమ్భో –విశుద్ధాత్మా –విశోధనః।
అనిరుద్ధో–ఽ(అ)ప్రతిరథః–ప్రద్యుమ్నో–ఽ(అ)మితవిక్రమః॥(633-641)

69. కాలనేమినిహా –వీరః – శౌరిః – శూరజనేశ్వరః।
త్రిలోకాత్మా–త్రిలోకేశః–కేశవః–కేశిహా–హరిః॥ (642-650)

70. కామదేవః – కామపాలః – కామీ – కాన్తః –కృతాగమః।
అనిర్దేశ్యవపుః–విష్ణుః–వీరో–ఽ(అ)నంతో–ధనంజయః॥(651-660)

71. బ్రహ్మణ్యో -బ్రహ్మకృ -ద్బ్రహ్మ -బ్రహ్మ -బ్రహ్మవివర్ధనః।
బ్రహ్మవి-ద్బ్రాహ్మణో-బ్రహ్మీ-బ్రహ్మజ్ఞో-బ్రాహ్మణప్రియః॥(661-670)

72. మహాక్రమో - మహాకర్మా - మహాతేజా - మహోరగః।
మహాక్రతు-ర్మహాయజ్వా-మహాయజ్ఞో-మహాహవిః॥(671-678)

73. స్తవ్య-స్తవప్రియః- స్తోత్రం- స్తుతిః- స్తోతా - రణప్రియః।
పూర్ణః-పూరయితా-పుణ్యః-పుణ్యకీర్తి-రనామయః॥(679-689)

74. మనోజవ - స్తీర్థకరో - వసురేతా - వసుప్రదః।
వసుప్రదో-వాసుదేవో-వసు-ర్వసుమనా-హవిః॥ (690-698)

75. సద్గతి - స్సత్కృతి - స్సత్తా- సద్భూతి- స్సత్పరాయణః।
శూరసేనో-యదుశ్రేష్ఠః-సన్నివాస-స్సుయామునః॥(699-707)

76. భూతావాసో- వాసుదేవః- సర్వాసునిలయో-ఽ(అ)నలః।
దర్పహా-దర్పదో-దృప్తో-దుర్ధరో-థాఽ(అ)పరాజితః॥(708-716)

77. విశ్వమూర్తి - ర్మహామూర్తిః - దీప్తమూర్తిః - రమూర్తిమాన్।
అనేకమూర్తి -రవ్యక్తః -శతమూర్తి-శ్శతాననః॥ (717-724)

78. ఏకో-నైక-స్సవః-కః-కిం-యత్- తత్- పదమనుత్తమమ్।
లోకబన్ధు -ర్లోకనాథో -మాధవో -భక్తవత్సలః॥ (725-736)

79. సువర్ణవర్ణో - హేమాంగో - వరాంగ - శ్చన్దనాంగదీ।
వీరహా-విషమ-శ్శూన్యో-ఘృతాశీ-రచల-శ్చలః॥ (737-746)

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

80. అమానీ - మానదో - మాన్యో - లోకస్వామీ - త్రిలోకధృత్।
సుమేధా-మేధజో-ధన్యః-సత్యమేధా-ధరాధరః॥ (747-756)

81. తేజోవృషో - ద్యుతిధరః - సర్వశస్త్రభృతాంవరః।
ప్రగ్రహో-నిగ్రహో-వ్యగ్రో-నైకశృంగో-గదాగ్రజః॥ (757-764)

82. చతుర్మూర్తి -శ్చతుర్బాహు -శ్చతుర్వ్యూహ -శ్చతుర్గతిః।
చతురాత్మా-చతుర్భావ-శ్చతుర్వేదవి-దేకపాత్॥ (765-772)

83. సమావర్తో - నివృత్తాత్మా - దుర్జయో - దురతిక్రమః।
దుర్లభో-దుర్గమో-దుర్గో-దురావాసో-దురారిహా॥(773-781)

84. శుభాంగో - లోకసారంగః - సుతన్తు - స్తన్తువర్ధనః।
ఇన్ద్రకర్మా -మహాకర్మా -కృతకర్మా -కృతాగమః॥ (782-789)

85. ఉద్భవ - స్సుందర - స్సున్దో - రత్ననాభ - సులోచనః।
అర్కో-వాజసని-శ్శృంగీ-జయన్తః-సర్వవిజ్జయీ॥(790-799)

86. సువర్ణబిందు - రక్షోభ్యః - సర్వవాగీశ్వరేశ్వరః।
మహాహ్రదో-మహాగర్తో-మహాభూతో-మహానిధిః॥(800-806)

87. కుముదః-కున్దరః-కున్దః -పర్జన్యః- పావనో ఽ(అ)నిలః।
అమృతాశో-ఽ(అ)మృతవపుః-సర్వజ్ఞః-సర్వతోముఖః॥(807-816)

88. సులభ - స్సువ్రత - స్సిద్ధః - శత్రుజి - చ్ఛత్రుతాపనః।
న్యగ్రోధో-దుమ్బరో-ఽ(అ)శ్వత్థ-శ్చాణూరాన్ధ్రనిషూదనః॥(817-825)

89. సహస్రార్చిః – సప్తజిహ్వః – సప్తైధా – సప్తవాహనః।
అమూర్తి–రనఘో–ఽ(అ)చిన్త్యో–భయకృ–ద్భయనాశనః॥ (826-834)

90. అణు–ర్బృహత్–కృశః–స్థూలో–గుణభృ–న్నిర్గుణో–మహాన్।
అధృత–స్స్వధృత–స్స్వాస్యః–ప్రాగ్వంశో–వంశవర్ధనః॥ (835-846)

91. భారభృ – త్కథితో – యోగీ – యోగిశ – స్సర్వకామదః।
ఆశ్రమ–శ్శ్రమణః–క్షామః–సుపర్ణో–వాయువాహనః॥ (847-856)

92. ధనుర్ధరో–ధనుర్వేదో–ధణ్డో–దమయితా–దమః। (857-866)
అపరాజిత–స్సర్వసహో–నియన్తా–ఽ(అ)నియమో–ఽ(అ)యమః

93. సత్త్వవాన్ – సాత్త్విక – స్సత్యః – సత్యధర్మపరాయణః।
అభిప్రాయః–ప్రియార్హో–ఽ(అ)ర్హః–ప్రియకృ–త్ప్రీతివర్ధనః॥ (867-875)

94. విహాయసగతి – ర్జ్యోతిః – సురుచి – ర్హుతభు – గ్విభుః।
రవి–ర్విరోచన–స్సూర్యః– సవితా–రవిలోచనః॥ (876-885)

95. అనన్తో –హుతభు –గ్భోక్తా–సుఖదో–నైకదో–ఽ(అ)గ్రజః।
అనిర్విణ్ణ –స్సదామర్షీ–లోకాధిష్ఠాన–మద్భుతః॥ (886-895)

96. సనాత్ – సనాతనతమః – కపిలః – కపి – రవ్యయః।
స్వస్తిద–స్స్వస్తికృత్–స్వస్తి–స్వస్తిభుక్–స్వస్తిదక్షిణః॥ (896-905)

97. అరౌద్రః – కుణ్డలీ – చక్రీ – విక్రమ్యూర్జితశాసనః।
శబ్దాతిగ – శ్శబ్దసహ – శిశిర – శ్శర్వరీకరః॥ (906-914)

98. అక్రూరః - పేశలో - దక్షో - దక్షిణః - క్షమిణాంవరః।
విద్వత్తమో - వీతభయః - పుణ్యశ్రవణకీర్తనః॥ (915-922)

99. ఉత్తారణో - దుష్కృతిహా - పుణ్యో - దుస్స్వప్ననాశనః।
వీరహా- రక్షణ- స్సన్తో- జీవనః- పర్యవస్థితః॥ (923-931)

100. అనన్తరూపో - ఽ(అ)నన్తశ్రీ - ర్జితమన్యు- ర్భయాపహః।
చతురశ్రో-గభీరాత్మా-విదిశో-వ్యాదిశో-దిశః॥ (932-940)

101. అనాది - ర్భూర్భువో -లక్ష్మీః -సువీరో -రుచిరాంగదః।
జననో- జనజన్మాదిః- భీమో- భీమపరాక్రమః॥(941-949)

102. ఆధారనిలయో - ధాతా - పుష్పహాసః - ప్రజాగరః।
ఊర్ధ్వగ-స్సత్పథాచారః-ప్రాణదః-ప్రణవః-పణః॥ (950-958)

103. ప్రమాణం - ప్రాణనిలయః - ప్రాణభృ - త్ప్రాణజీవనః।
తత్త్వం-తత్త్వవి-దేకాత్మా-జన్మమృత్యుజరాతిగః॥ (959-966)

104. భూర్భువస్స్వస్తరు - స్తారః - సవితా - ప్రపితామహః।
యజ్ఞో-యజ్ఞపతి-ర్యజ్వా-యజ్ఞాంగో-యజ్ఞవాహనః॥(967-975)

105. యజ్ఞభృత్ -యజ్ఞకృత్ -యజ్ఞీ-యజ్ఞభుక్-యజ్ఞసాధనః।
యజ్ఞాన్తకృత్-యజ్ఞగుహ్య-మన్న-మన్నాదఏవచ॥(976-984)

106. ఆత్మయోని- స్స్వయంజాతో- వైఖాన - స్సామగాయనః।
దేవకీనన్దన - స్స్రష్టా - క్షితీశః - పాపనాశనః॥(985-992)

107. శఙ్ఖభృత్ - నన్దకీ - చక్రీ - శార్‌ఙ్గధన్వా - గదాధరః।
రథాంగపాణి- రక్షోభ్యః -సర్వప్రహరణాయుధః॥(993-1000)

(107వ శ్లోకమును రెండు మార్లు అనుసంధించాలి)

శ్రీ సర్వ ప్రహరణాయుధ ఓం నమ ఇతి

108. వనమాలీ గదీ శార్‌ఙ్గీ శంఖీ చక్రీ చ నన్దకీ।
శ్రీమన్నారాయణో విష్ణుః వాసుదేవో ఽభిరక్షతు॥

(108వ శ్లోకమును రెండు మార్లు అనుసంధించలి)

- - -

ఉత్తర పీఠిక

01. ఇతీదం కీర్తనీయస్య కేశవస్య మహాత్మనః।
నామ్నాం సహస్రం దివ్యానాం అశేషేణ ప్రకీర్తితమ్॥

02. య ఇదం శృణుయాన్నిత్యం యశ్చాపి పరికీర్తయేత్।
నాశుభం ప్రాప్నుయాత్ కించిత్ సోఽ(అ)ముత్రేహ చ మానవః॥

03. వేదాంతగో బ్రాహ్మణ స్స్యాత్ క్షత్రియో విజయీ భవేత్।
వైశ్యో ధనసమృద్ధ స్స్యాత్ శూద్ర స్సుఖ మవాప్నుయాత్॥

04. ధర్మార్థీ ప్రాప్నుయా ద్ధర్మం అర్థార్థీ చార్థ మాప్నుయాత్।
కామా నవాప్నుయాత్ కామీ ప్రజార్థీ చాప్నుయాత్ ప్రజాః॥

05. భక్తిమాన్ యస్సదోత్థాయ శుచి స్తద్గత మానసః।
సహస్రం వాసుదేవస్య నామ్నా మేతత్ ప్రకీర్తయేత్॥

06. యశః ప్రాప్నోతి విపులం యాతి ప్రాధాన్య మేవచ।
అచలాం శ్రియ మాప్నోతి శ్రేయః ప్రాప్నో త్యనుత్తమమ్॥

07. న భయం క్వచి దాప్నోతి వీర్యం తేజశ్చ విందతి।
భవ త్యరోగో ద్యుతిమాన్ బలరూప గుణాన్వితః॥

08. రోగార్తో ముచ్యతే రోగాత్ బద్ధో ముచ్యేత బంధనాత్।
భయా న్ముచ్యేత భీతస్తు ముచ్యే దాపన్న ఆపదః॥

09. దుర్గా ణ్యతితర త్యాశు పురుషః పురుషోత్తమం।
స్తువ న్నామసహస్రేణ నిత్యం భక్తిసమన్వితః॥

10. వాసుదేవాశ్రయో మర్త్యో వాసుదేవ పరాయణః।
సర్వపాప విశుద్ధాత్మా యాతి బ్రహ్మ సనాతనమ్॥

11. న వాసుదేవ భక్తానాం అశుభం విద్యతే క్వచిత్।
జన్మ మృత్యుజరా వ్యాధి భయం నైవో పజాయతే॥

12. ఇమం స్తవ మధీయానః శ్రద్ధాభక్తి సమన్వితః।
యుజ్యే దాత్మ సుఖక్షాంతిః శ్రీధృతి స్మృతి కీర్తిభిః॥

13. న క్రోధో న చ మాత్సర్యం న లోభో నాఽశుభామతిః।
భవంతి కృత పుణ్యానాం భక్తానాం పురుషోత్తమే॥

14. ద్యౌ స్సచంద్రార్క నక్షత్రం ఖం దిశో భూ ర్మహోదధిః।
వాసుదేవస్య వీర్యేణ విధృతాని మహాత్మనః॥

15. ససురాసుర గంధర్వం సయక్షోరగ రాక్షసం।
జగద్వశే వర్త తేదం కృష్ణస్య సచరాచరమ్॥

16. ఇంద్రియాణి మనోబుద్ధిః సత్త్వం తేజో బలం ధృతిః।
వాసుదేవాత్మకా న్యాహుః క్షేత్రం క్షేత్రజ్ఞ ఏవ చ॥

17. సర్వాగమానా మాచారః ప్రథమం పరికల్పితః।
ఆచార ప్రభవో ధర్మో ధర్మస్య ప్రభు రచ్యుతః॥

18. ఋషయః పితరో దేవాః మహాభూతాని ధాతవః।
జంగమా జంగమం చేదం జగన్నా రాయణోద్భవమ్॥

19. యోగో జ్ఞానం తథా సాంఖ్యం విద్యా శ్శిల్పాది కర్మచ।
వేదా శ్శాస్త్రాణి విజ్ఞానం ఏతత్ సర్వం జనార్దనాత్॥

20. ఏకో విష్ణు ర్మహాద్భూతం పృథగ్భూతా న్యనేకశః।
త్రీన్ లోకాన్ వ్యాప్య భూతాత్మా భుంక్తే విశ్వభు గవ్యయః॥

21. ఇమః స్తవం భగవతో విష్ణో ర్వ్యాసేన కీర్తితమ్।
పఠేద్య ఇచ్ఛేత్ పురుషః శ్రేయః ప్రాప్తుం సుఖాని చ॥

22. విశ్వేశ్వర మజం దేవం జగతః ప్రభుమవ్యయం।
భజంతి యే పుష్కరాక్షం న తే యాంతి పరాభవమ్॥

న తే యాంతి పరాభవమ్ ఓమ్ నమ ఇతి

అర్జున ఉవాచ:

23. పద్మపత్ర! విశాలాక్ష! పద్మనాభ! సురోత్తమ!
భక్తానా మనురక్తానాం త్రాతా భవ జనార్ధన!॥

శ్రీభగవానువాచ:

24. యో మాం నామ సహస్రేణ స్తోతు మిచ్ఛతి పాండవ!
సోఽహ మేకేన శ్లోకేన స్తుత ఏవ న సంశయః

స్తుత ఏవ న సంశయ ఓమ్ నమ ఇతి

వ్యాస ఉవాచ:

25. వాసనాద్ వాసుదేవస్య వాసితం తే జగత్త్రయం।
సర్వభూత నివాసోఽసి వాసుదేవ నమోస్తు తే॥

శ్రీ వాసుదేవ నమోస్తుత ఓం నమ ఇతి

పార్వత్యువాచ:

26. కేనోపాయేన లఘునా విష్ణో ర్నామ సహస్రకం।
పఠ్యతే పండితై ర్నిత్యం శ్రోతు మిచ్ఛా మ్యహం ప్రభో॥

ఈశ్వర ఉవాచ:

27. శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే!॥

శ్రీరామనామ వరానన ఓమ్ నమ ఇతి

బ్రహ్మోవాచ:

28. నమో ఽస్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్రపాదాక్షి శిరోరుబాహువే!
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్రకోటి యుగధారిణే నమః
శ్రీసహస్రకోటి యుగధారిణ ఓం నమ ఇతి

సంజయ ఉవాచ:

29. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః।
తత్ర శ్రీః విజయో భూతిః ధ్రువా నీతిర్మతిర్మమ॥

శ్రీభగవానువాచ:

30. అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభి యుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్॥

31. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥

32. ఆర్తా విషణ్ణా శ్శిథిలాశ్చ భీతాః
ఘోరేషుచ వ్యాధిషు వర్తమానాః।
సంకీర్త్య నారాయణ శబ్దమాత్రం
విముక్త దుఃఖా స్సుఖినో భవంతి॥

33. యదక్షర పదభ్రష్టం మాత్రాహీనం తు యద్భవేత్।
తత్సర్వం క్షమ్యతాం దేవ! నారాయణ! నమోఽస్తు తే॥

34. కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యా త్మనా వా ప్రకృతే స్స్వభావాత్।
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి

ఓమ్ తత్ సత్ // సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు

ఇతి శ్రీ మహాభారతే శతసహస్రికాయాం
సంహితాయాం వైయాసిక్యామ్
అనుశాసనికపర్వణి మోక్షధర్మే శ్రీ భీష్మ యుధిష్ఠిర సంవాదే
శ్రీ విష్ణోః దివ్య సహస్రనామ స్తోత్రం నామ
చతుః పంచాశ దధిక ద్విశత తమోఽధ్యాయః॥

- - - - - -

లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్

దేవ్యువాచ:

01. దేవ దేవ! మహాదేవ! త్రికాలజ్ఞ! మహేశ్వర!।
కరుణాకర! దేవేశ ! భక్తానుగ్రహకారక!।
అష్టోత్తరశతం లక్ష్మ్యాః శ్రోతుమిచ్ఛామి తత్త్వతః॥

ఈశ్వర ఉవాచ:

02. దేవీ! సాధు! మహాభాగే మహాభాగ్య ప్రదాయకమ్!।
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్॥

03. సర్వదారిద్ర్య శమనం శ్రవణాద్ భుక్తిముక్తిదమ్।
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్ గుహ్యతరం పరమ్॥

04. దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టి కళాస్పదమ్।
పద్మాదీనాం వరాంతానాం నిధీనాం నిత్యదాయకమ్॥

05. సమస్తదేవ సంసేవ్యం అణిమాద్యష్ట సిద్ధిదమ్।
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకమ్॥

06. తవ ప్రీత్యాఽద్య వక్ష్యామి సమాహితమనాః శృణు।
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా॥

07. క్లీం బీజ పద మిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ।
అంగన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తితః॥

ధ్యానమ్:

01. వందే పద్మకరాం ప్రసన్నవదనాం సౌభాగ్యదాం భాగ్యదామ్।
హస్తాభ్యాం అభయప్రదాం మణిగణైః
నానావిధైః భూషితామ్॥

Kiron Type Institute

02. భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మాదిభిః స్సేవితామ్।
పార్శ్వే పంకజ శంఖ పద్మనిధిభిర్యుక్తాం సదా శక్తిభిః॥

03. సరసిజనయనే! సరోజహస్తే!
ధవళతరాంశుకగంధమాల్యశోభే!!।
భగవతి! హరివల్లభే! మనోజ్ఞే!
త్రిభువనభూతికరి ప్రసీద మహ్యమ్॥

- - -

01. ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూత హిత ప్రదామ్।
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్॥

02. వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం
స్వధాం సుధామ్।
ధన్యాం హిరణ్మయిాం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్॥

03. అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీమ్।
నమామి కమలాం కాన్తాం కామాక్షీం క్రోధసమ్భవామ్॥
(నమామికమలాం కాంతాం క్షమాం క్షీరోదసంభావామ్॥)

04. అనుగ్రహప్రదాం బుద్ధిం అనఘాం హరివల్లభామ్।
అశోకాం అమృతాం దీప్తాం లోకశోక వినాశినీమ్॥

05. నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరమ్।
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసుందరీమ్॥

06. పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమామ్।
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగంధినీమ్॥

07. పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభామ్।
నమామి చంద్రవదనాం చంద్రాం చంద్రసహోదరీమ్॥

08. చతుర్భుజాం చంద్రరూపాం ఇందిరాం ఇందుశీతలామ్।
ఆహ్లాద జననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్॥

09. విమలాం విశ్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీమ్।
ప్రీతి పుష్కరిణీం శాంతాం శుక్లమాల్యాంబరాం శ్రియమ్॥

10. భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీమ్।
వసుంధరాం ఉదారాంగాం హరిణీం హేమమాలినీమ్॥

11. ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదామ్।
నృపవేశ్మగతా నందాం వరలక్ష్మీం వసుప్రదామ్॥

12. శుభాం హిరణ్య ప్రాకారాం సముద్ర తనయాం జయామ్।
నమామి మంగళాం దేవీం విష్ణువక్ష స్థల స్థితామ్॥

13. విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణ సమాశ్రితామ్।
దారిద్ర్య ధ్వంసినీం దేవీం సర్వోపద్రవ వారిణీమ్॥

14. నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణు శివాత్మికామ్।
త్రికాలజ్ఞాన సంపన్నాం నమామి భువనేశ్వరీమ్॥

15. లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురామ్।
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం
సరసిజాం వందే ముకుందప్రియామ్॥

16. మాతర్నమామి! కమలే! కమలాయతాక్షి!
శ్రీవిష్ణుహృత్ కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే కమల కోమల గర్భగౌరి!
లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

ఫలశ్రుతిః

17. త్రికాలం యో జపేద్విద్వాన్ షణ్మాసం విజితేంద్రియః।
దారిద్ర్య ధ్వంసనం కృత్వా సర్వమాప్నో తి యత్నతః॥

18. దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః॥

19. భృగువారే శతం ధీమాన్ పఠేద్వత్సరమాత్రకమ్।
అష్టైశ్వర్య మవాప్నోతి కుబేర ఇవ భూతలే॥

20. దారిద్ర్య మోచనం నామ స్తోత్ర మంబాపరం శతమ్।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః॥
భుక్త్వా తు విపులాన్ భోగాన్ అంతే సాయుజ్య మాప్నుయాత్॥

21. ప్రాతఃకాలే పఠే న్నిత్యం సర్వ దుఃఖోపశాంతయే।
పఠంస్తు చింతయేద్ దేవీం సర్వాభరణ భూషితామ్॥

ఇతి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్॥

– – –

విష్ణువుకు నమస్కారం(విష్ణుపురాణం)

నమోస్తు విష్ణవే తస్మై యస్యా భిన్న మిదం జగత్।
ధ్యేయః స జగతా మాద్యః స ప్రసీదతు మే వ్యయః
యత్రో త మేతత్ప్రో తం చ విశ్వమక్షర మవ్యయమ్।
ఆధారభూతః సర్వస్యస ప్రసీదతు మే హరిః
ఓం నమో విష్ణవే తస్మై నమస్తస్మై పునః పునః।
యత్ర సర్వం యతః సర్వం యః సర్వం సర్వ సంశ్రయః

– – –

ఏక శ్లోకీ భాగవతమ్

అదౌ దేవకిదేవి గర్భజననం గోపీగృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణమ్।
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతి సుతాపాలనం
హ్యేతద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణ లీలామృతమ్॥

– – – = = = – – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. – 994 994 1430 or 944 044 9650)